క్లుప్తంగా

అధ్యక్షుడిగా ఆనందరావు

కాశీబుగ్గ: జాతీయ మానవ హక్కుల కమిటీ పలాస నియోజకవర్గ అధ్యక్షుడిగా అంబటి ఆనందరావును నియమిస్తున్నట్లు కమిటీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఆయన పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జిగా, కాష్యూ లేబర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, మత్స్యకార సమాఖ్య కార్యవర్గ సభ్యునిగా సైతం పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో పూజలు



పూజలందుకుంటున్న ఠాకూర్ అభిరామ్ పరమహంస దేవ్

ఇచ్ఛాపురం రూరల్: ఉత్కళుల కలియుగ ఆరాధ్య దైవంగా పూజలందుకుంటున్న ఠాకూర్ అభిరామ్ పరమహంస దేవ్‌కు భక్తులు ప్రత్యేక పూజలు గురువారం నిర్వహించారు. ఈదుపురం కంద్రావార్డులో వేద పండితులచే నూతన మందిరాన్ని ప్రతిష్ఠించారు. ఒడిశాలోని భువనేశ్వర్, కటక్, బరంపురంతో పాటు ఆంధ్రా ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఒడిశాకు చెందిన పండితులచే హోమాన్ని నిర్వహించారు. గోవింద్ బెహరా, నరహరి బెహరా, చూడామణి బెహరాలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

పలాస: గ్రామాల్లోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడానికి కృషి చేస్తానని పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు అన్నారు. మండలంలో బ్రాహ్మణతర్లా గ్రామంలోని కొండివీధిలో గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి అక్కడ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాడాన పుష్ప, ఎంపీటీసీ తుంగాన రవణమ్మ, గ్రామ పెద్దలు దంతం వైకుంఠరావు, కర్ర గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

టెక్కలి: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని డీఎల్‌పీఓ ఐ.వి.రమణ అన్నారు. జగనన్న పచ్చ తోరణంలో భాగంగా మండలంలోని అక్కవరం గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కలు గురువారం నాటారు. అంతకుముందు గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు వైఎస్సార్‌సీపీ నాయకుడు పి.అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి పి.రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కాశీబుగ్గ: డాక్టర్ కణితీష్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల పలాసలో మిగులు సీట్లలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పైల జవహర్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి గల విద్యార్థులు ఐటీఐ.ఏపీ.జీఓవీ.ఇన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 1న సర్టిఫికెట్ల పరిశీలన, 3న కౌన్సెలింగ్ ఉంటుందని పేర్కొన్నారు.

మందస: మండలంలో రాధాకృష్ణపురం సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం(బాలికలు)లో మిగులు సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్.లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 5వ తరగతిలో 37 సీట్లు, 6వ తరగతిలో 43 సీట్లు, ఏడో తరగతిలో 40 సీట్లు, 8వ తరగతిలో 46 సీట్లు, 9వ తరగతిలో 43 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. కేవలం అర్హులైన ఎస్సీ విద్యార్థినులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 17వ తేదీలోపు స్పాట్ అడ్మిషన్లు చేసుకుంటామన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

టెక్కలి: స్థానిక ఆదిఆంధ్రావీధిలో ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహణ పనులు చేపడుతున్న నేపథ్యంలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని డీఈఈ ఎస్.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

కవిటి: మండలంలో బొరివంక ఉప విద్యుత్ కేంద్రం పరిధిలోని మాణిక్యపురం, బల్లిపుట్టుగ గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు కవిటి ఇన్‌చార్జి ట్రాన్స్‌కో ఏఈ ఎం.నేతాజీ తెలిపారు.

మందస: హరిపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఎల్.యోగి తెలియజేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వెల్లడించారు.

సాహో.. వలంటీర్

ప్రజాసేవే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థను అన్నివర్గాల ప్రజలు కొనియాడుతున్నారు. వలంటీర్లు ప్రజల వద్దకే నేరుగా వచ్చి సమస్యలు పరిష్కరిస్తుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలోని టీడీపీ ప్రభుత్వానికి భిన్నంగా అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను వలంటీర్లు సకాలంలో అందజేస్తున్నారని తెలియజేశారు. కోవిడ్ విపత్తు సమయంలో వలంటీర్ వ్యవస్థ ఓ రక్షణ కవచంలా ప్రజల ప్రాణాలు కాపాడిందని మెచ్చుకుంటున్నారు. కష్ట సమయాల్లో వలంటీర్లు చేసిన సేవలు మరువలేమని చెబుతున్నారు. వలంటీర్లపై విమర్శలు చేయడం సరికాదని హితవు పలుకుతున్నారు.

–సాక్షి నెట్‌వర్క్

అండగా నిలిచారు



నాపేరు గందారపు లక్ష్మీ, ఇచ్ఛాపురం మండలం మండపల్లి గ్రామం. నాకంటూ వెనుకా ముందూ ఎవ్వరూ లేని అనాథను. గత ప్రభుత్వ హయాంలో ఒంటరి మహిళా పింఛన్ కోసం జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగినా ఫలితం కనిపించ లేదు. విసిగి వేశారిపోయాను. వలంటీర్ వ్యవస్థ వచ్చిన తర్వాత మా వలంటీర్ రవి బెహరా నాతో దరఖాస్తు చేయించి పింఛన్ వచ్చేవిధంగా చేశాడు. నాలాంటి ఎంతో మంది నిరాశ్రయులకు వలంటీర్లు ప్రభుత్వ పథకాలను చేరవేస్తున్నారు.

– గందారపు లక్ష్మి, మండపల్లి, ఇచ్ఛాపురం మండలం

ఉపకారం మరువలేనిది



నా పేరు లాభాల లక్ష్మి. ఇచ్ఛాపురం మండలం కొళారీ గ్రామం. ఐదు మంది కుటుంబ సభ్యులమైన మాకు రేషన్ కార్డు దక్క లేదు. గతంలో పలుమార్లు జన్మభూమి కమిటీలు చుట్టూ తిరగడంతో పాటు సభల్లో దరఖాస్తు చేసినా కార్డు ఇవ్వలేదు. అయితే వలంటీర్ వ్యవస్థ వచ్చిన తర్వాత మా వలంటీర్ బాకి దేవకి మా కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయించింది. అప్పటివరకు రాదనుకున్న రేషన్ కార్డు వారం రోజుల్లో మంజూరైంది. మా సమస్య వెంటనే తీరింది. ఇప్పుడు ప్రభుత్వ పథకాలు మాకు దక్కుతున్నాయి. రేషన్ కార్డు వచ్చేందుకు కృషి చేసిన వలంటీర్ దేవకి మేలు ఎప్పటికీ మర్చిపోము.

– లాభాల లక్ష్మి, కొళారీ, ఇచ్ఛాపురం మండలం

● జగన్.. వన్స్ ఎగైన్



మరోసారి ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ నెల్లూరు జిల్లా జలదంకి మండలం అన్నవరం గ్రామానికి అడవికొట్టు రాజు చేస్తున్న బైక్ యాత్ర టెక్కలి నియోజకవర్గానికి గురువారం చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 14న తమ గ్రామం నుంచి బైక్ యాత్ర ప్రారంభించినట్లు వెల్లడించారు. మొత్తం 175 నియోజకవర్గాల్లో భాగంగా ప్రస్తుతానికి 138 నియోజకవర్గాలు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంటే తనకు ఎంతో అభిమానమని, కరోనా సమయంలో ఎంతోమందికి ఉన్నతమైన వైద్య సేవలు అందేలా చూసిన దేవుడన్నారు. తనకు గుండె ఆపరేషన్ సైతం ఉచితంగా చేయించిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలియజేశారు. రాష్ట్ర సంక్షేమం కోసం మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

– టెక్కలి రూరల్

నిర్మాణాల్లో నిర్లక్ష్యం ఎందుకు..?



మాట్లాడుతున్న ఎస్ఈ మూర్తి

ఇచ్ఛాపురం రూరల్: గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మించడంలో ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని శ్రీకాకుళంకు చెందిన పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈ వీఎస్ఎన్ మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇచ్ఛాపురం, కవిటి మండలాలకు చెందిన ఇంజినీర్లు, గ్రామ సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా భవన నిర్మాణాల స్థాయి, కాంట్రాక్టర్ల పనితీరుపై ఆరా తీశారు. ప్రస్తుతం ప్రభుత్వం భవనాలకు నిధులు విడుదల చేసిన నేపథ్యంలో సెప్టెంబర్ నెలాఖరు నాటికి శతశాతం భవనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. అరకభద్ర, కేశుపురం, బాలకృష్ణాపురం పంచాయతీల్లో నిర్మాణాల్లో అలసత్వం వహించిన సదరు కాంట్రాక్టర్‌ను తప్పించి కొత్తవారికి పనులు అప్పగించాలని సూచించారు. సమావేశంలో టెక్కలి ఈఈ సురేష్ కుమార్, ఇచ్ఛాపురం డీఈ సూర్యప్రకాశ్, ఏఈలు భగీరథ దొళాయి, ప్రవీణ్‌కుమార్, ఐసీడీఎస్ సీడీపీవో పురాణం నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

సోంపేట: గ్రామాల్లోని ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా రిసోర్స్ పర్సన్ హెచ్.నాగభూషణరావు అన్నారు. మండలంలోని మాకన్నపురం పంచాయతీ శారదాపురం గ్రామంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో ఏపీ శాక్స్ సహకారంతో ఎయిడ్స్, టీబీ వ్యాధుల నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురువారం వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం అధికారి కె.ఉమామహేశ్వరరావు, కొర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి మణిమాల, గ్రామ సర్పంచ్ ఎం.నాగేశ్వరరావు, జిల్లా సిబ్బంది రవి, లక్ష్మి, పి.సుధాకర్ పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం ఔదార్యం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

నందిగాం: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మండలంలోని జల్లపల్లికు చెందిన ఇప్పిలి భవానికు వజ్రపుకొత్తూరు మండలం పూండి గోవిందపురం గ్రామానికి చెందిన సాయి మణికంఠ నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు గురువారం ఆర్థిక సాయం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. సంఘం అధ్యక్షుడు రాళ్లపాటి కృష్ణారావు ఆధ్వర్యంలో రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు లావేటి శంకర్, ఎ.చిన్నారావు, ఎస్.రాము, ఎ.జోగారావు, ఎం.టింకు, పి.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆనందం ‘ట్రిపుల్’

ట్రిపుల్ ఐటీకి పలువురు విద్యార్థులు ఎంపిక

నందిగాం: మండలంలోని కాపు తెంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు వగాడి నీరజ, సింగుపురం మానసలకు ట్రిపుల్ ఐటీలో సీట్లు వచ్చినట్లు హెచ్ఎం రామారావు గురువారం తెలిపారు. వీరిని సర్పంచ్ పోలాకి మోహనరావు, యూత్ లీడర్ రాజు తదితరులు అభినందించారు.

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని మోట్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కొండప్ప, డోకులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గండుపల్లి దుర్గాప్రసాద్‌లు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. వీరికి గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

వజ్రపుకొత్తూరు: మండలంలోని గోవిందపురం ఉన్నత పాఠశాలకు చెందిన దట్టి హర్షవర్ధన్ ట్రిపుల్ ఐటీకి ఎంపికై య్యాడు. దీంతో హెచ్ఎం కె.హరిబాబు, ఉపాధ్యాయులు జి.లక్ష్మణరావు, సీహెచ్ ఉమారావు, పి.డిల్లేశ్వరరావు, రషీద్, పీడీ నాగరాజు తదితరులు అభినందించారు.

కవిటి: మండలంలోని బొరివంక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్.రాఘవి, పి.రోచిర్మయి, బి.శ్రీచరణ్, కె.భవానీ, సహలాలపుట్టుగ ఒడియా ఉన్నత పాఠశాల నుంచి సారంగి ఇందు, పరిమి గీతాంజలి, కుసుంపురం పాఠశాలలో చదివిన కీలు నితిన్‌లు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఆయా పాఠశాలల సిబ్బంది తెలియజేశారు.

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధి పురుషోత్తపురం పురపాలకోన్నత పాఠశాలలో చదివిన కొణతాల విద్యారెడ్డి ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. దీంతో విద్యార్థినిని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి తదితరులు అభినందించారు.

కంచిలి: మండలంలోని మఠం సరియాపల్లి ఏపీ మోడల్ స్కూల్‌లో చదివిన గుజ్జు ధనలక్ష్మి, గేదెల నందిని, పైల చాందిని, శిరిష పండా, రుప్తి రాణి పాణిగ్రాహి, బతకల మోహనరావు, డీజీపురం హైస్కూల్ నుంచి కాదూరు శృతి, బత్తుల పవన్, పెద్దశ్రీరాంపురం జెడ్పీ హైస్కూల్ నుంచి మార్పు సంధ్య, ముండ్ల జెడ్పీహెచ్ స్కూల్‌లో చదివిన శృతి బెహరా, దీపికా బెహరా, జలంత్రకోట జెడ్పీహెచ్ స్కూల్‌లో చదివిన సిల్లా స్నేహలు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తెలియజేశారు.

టెక్కలి రూరల్: మండలంలోని రావివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన రెయ్యి మనోజ్ ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్ఎం డి.భారతి తెలియజేశారు.

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని డొంకూరు ఉన్నత పాఠశాలకు చెందిన దున్న చైతన్య, ఈదుపురం ఉన్నత పాఠశాలకు చెందిన బాసి ప్రసన్న, బూర్జపాడు ఉన్నత పాఠశాలకు చెందిన దున్న కుమార్ ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ఎంఈవో కురమాన అప్పారావు తెలిపారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి కాశీబుగ్గ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు ఐఐఐటీకి ఎంపికయ్యారు. బి.లహరి, పి.ప్రవల్లిక, ఎస్.లక్ష్మీకాంత్, కె.రేష్మ, ఎం.అమృత, జె.శ్రీదేష్, పి.హేమంత్, నీరజ్ సాహు, వి.ప్రేమకుమార్, వి.వర్ష, అఖిలపండా, వి.భువనచరణ్, ఎ.శరత్, వై.రోజా ఎంపికయ్యారు. వీరిని పాఠశాల సిబ్బంది అభినందించారు.

ఏకగ్రీవంగా ఎన్నిక

టెక్కలి: పంచాయతీరాజ్ మినిస్టీరియల్ టెక్కలి బ్లాక్ అధ్యక్షుడిగా హెచ్.వి.రమణమూర్తిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షురాలిగా అన్నపూర్ణమ్మ, ప్రధాన కార్యదర్శిగా వాసుదేవరావు, జిల్లా కౌన్సిలర్లుగా బి.వాసుదేవరావు, వై.సత్యవతి, కోశాధికారిగా ఎస్.అభిషేక్ తదితరులు ఎన్నికయ్యారు.

‘పథకాల అమలులో కీలకం’



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీరామమూర్తి

నందిగాం: రాష్ట్రంలోని సంక్షేమ పథకాల అమలులో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు కీలకమని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవో శివప్రసాద్ ఆధ్వర్యంలో కల్లాడ, కవిటి అగ్రహారం సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో జగనన్న సురక్షపై సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రేగల లక్ష్మీకాంతం, కురమాన బాలకృష్ణారావు, మడపాల సంజీవరావు, చిన్న జోగారావు, దట్టి తనూజ, బార్నాన బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.. పేదలకు రక్ష



ఇచ్ఛాపురం: ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో జగనన్న సురక్ష క్యాంపులు జోరుగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా సాంకేతిక సమస్యలతో పథకాలు అందనివారి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నారు. కావాల్సిన ధ్రువపత్రాలను వెంటనే జారీ చేస్తున్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కవిటి: బల్లిపుట్టుగలో ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం



టెక్కలి: తిర్లంగి గ్రామంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న దువ్వాడ వాణి



వజ్రపుకొత్తూరు: కొత్తపేటలో ధ్రువపత్రాలు అందజేస్తున్న పాలిన శ్రీనివాసరావు



మందస: అంబుగాంలో మాట్లాడుతున్న తహసీల్దార్ పాపారావు



వజ్రపుకొత్తూరు: కొత్తపేటలో ధ్రువపత్రాలు అందజేస్తున్న పాలిన శ్రీనివాసరావు



పలాస: బ్రాహ్మణతర్లాలో ధ్రువపత్రాలు అందజేస్తున్న అధికారులు



కాశీబుగ్గ: 10వ వార్డులో ధ్రువపత్రాలు అందజేస్తున్న చైర్మన్ గిరిబాబు



ఇచ్ఛాపురం రూరల్: బాలకృష్ణాపురంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ



కంచిలి: పోలేరులో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



సోంపేట: సిరిమామిడిలో మాట్లాడుతున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్

‘కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి’

టెక్కలి: బెంతొరియా కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ సంఘం అధ్యక్షుడు ముదిలి రామారావు కోరారు. మండలంలోని పాతనౌపడ గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆయన తమ సామాజిక వర్గం సమస్యలను అధికారులకు విన్నవించారు. బెంతొరియా కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో తమ పిల్లలు విద్యా, ఉద్యోగ అవకాశాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తహసీల్దార్ కె.ప్రవల్లికప్రియను కోరారు.

విత్తన శుద్ధితో రైతులకు మేలు

పలాస: విత్తనాలను పొలంలో వేయడానికి ముందు శుద్ధి చేసుకోవడం వలన రైతులకు మేలు జరుగుతుందని ఏడీఏ ఎల్.మధుబాబు అన్నారు. మండలంలోని లొద్దభద్ర రైతు భరోసా కేంద్రం పరిధి పాత్రియ గ్రామంలో పొలంబడి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తన శుద్ధి చేసే రైతులు ఒక కిలో వరి విత్తనాలు తీసుకొని అందులో 6 గ్రాముల సూడోమోనస్ కలిసి శుద్ధి చేసుకోవాలన్నారు. అలాగే పురుగు మందులు పిచికారీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం ఉచితంగా కంది విత్తనాలను రైతులకు సరఫరా చేశారు. ఈ విత్తనాలను పొలం గట్లు మీద వేసుకుంటే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ కిల్లి పోలారావు, ఏఈవోలు పాపారావు, ఎస్.ఇందిర తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

పశుగ్రాసంతో పాల దిగుబడి

కోటబొమ్మాళి: నాణ్యమైన పశుగ్రాసంతో అధిక పాల దిగుబడి సాధించవచ్చని స్థానిక వెటర్నరీ ఏడీ మంద లోకనాథం అన్నారు. పశుగ్రాస దినోత్సవాల్లో భాగంగా గురువారం చీపుర్లపాడు గ్రామంలో పాడి రైతులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కురుడు పశువైద్యుడు లఖినేని కిరణ్‌కుమార్, వెటర్నరీ సహాయకులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం సామాజిక బాధ్యత

వజ్రపుకొత్తూరు రూరల్: మొక్కలు పెంపకం సామాజిక బాధ్యత అని డీఎల్‌పీవో ఐవీ రమణ అన్నారు. మండలంలోని అనంతగిరి పంచాయతీలో గురువారం పర్యటించి చెత్త సేకరణ కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ కాటాం మల్లేశ్వరస్వామితో కలిసి పరిశీలించారు. అనంతరం గ్రామంలో మొక్కలను నాటారు.

వసతి గృహాలపై దృష్టి సారించండి

కాశీబుగ్గ: రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు కోరారు. ఈ మేరకు పలాస ఆర్డీవో సీతారామమూర్తికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు రవికుమార్, పవన్‌కుమార్, ధనుష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కంచిలి: మండల కేంద్రం కంచిలి పంచాయతీ పరిధి గ్రామ వలంటీర్ ఎస్.చంద్రకళ తండ్రి రామచంద్రరావు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, వార్డు మెంబర్ ఎస్.శ్యామ్ ఉన్నారు.

ముగిసిన ‘సాగర్ కవచ్’

వజ్రపుకొత్తూరు: సాగర్ కవచ్–2023 గురువారంతో ముగిసింది. బావనపాడు మెరైన్ సీఐ జి.దేముళ్లు, దేవునల్తాడ, కొత్తపేట, బావనపాడు తీర ప్రాంతాల్లో తమ సిబ్బందిని అలెర్ట్ చేశారు. సముద్ర మార్గం గుండా అపరిచితులు ప్రవేశిస్తే ప్రజలు ఎలా గుర్తించాలనే దానిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ వై.మధుసూదనరావు, మెరైన్ ఎస్ఐ బాలకృష్ణ, ఏఎస్ఐలు రామకృష్ణ, చిట్టిబాబు, జీవకుమార్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: సముద్ర తీర ప్రాంతం గుండా వచ్చే చొరబాటుదారులను గుర్తించేందుకు మండలంలోని ముఖ్య కూడళ్లల్లో పోలీసులతో కోస్టల్ ఎక్సర్ సైజ్ పేరిట గస్తీ ఏర్పాటు చేయడం జరిగిందని రూరల్ ఎస్ఐ వి.రమేష్ తెలియజేశారు. గురువారం ఆయన ఇన్నేశుపేట వద్ద గస్తీ నిర్వహిస్తున్న పోలీసులతో మాట్లాడారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వారిని విచారించాలన్నారు. అనంతరం డొంకూరు సముద్ర తీరంలో పర్యటించారు.

సర్వే చేపట్టాలి

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని 35 ఎకరాల విస్తీర్ణం కలిగిన బంద చెరువు ఆక్రమణలకు గురైందని, వెంటనే సర్వే చేపట్టి తొలగించాలని బెల్లుపడ ఉప్పాడవీధికి చెందిన రైతులు రెవెన్యూ అధికారులను కోరారు. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్ గురుప్రసాద్‌కి వినతి పత్రం అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

ద్విచక్ర వాహనాల వేలం

ఇచ్ఛాపురం రూరల్: రూరల్ పోలీసుస్టేషన్‌లో రెండు ద్విచక్ర వాహనాలకు గురువారం వేలం వేయడం జరిగిందని రూరల్ ఎస్ఐ వి.రమేష్ తెలిపారు. వ్యం కేసుల్లో పట్టుబడిన రెండు ద్విచక్ర వాహనాలకు ఎస్ఈబీ ఎస్ఐ గురుమూర్తి ఆధ్వర్యంలో వేలం వేయడం ద్వారా రూ.20,060లు ఆదాయం వచ్చిందన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి



అవగాహన కల్పిస్తున్న అధికారులు

సోంపేట: మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని సోంపేట క్లస్టర్ ఏరియా కో–ఆర్డినేటర్ కె.మోహనరావు అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద సోంపేట క్లస్టర్ పరిధిలోని రుణ లబ్ధిదారులకు ప్రధానమంత్రి వన్ క్లియర్ ప్రోగాంపై వర్క్‌షాప్ గురువారం నిర్వహించారు. రుణాలు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీపీఎంలు నారాయణరావు, నాగలక్ష్మి, డీఆర్పీ జి.సునీల్ కుమార్, ఏపీవో ఈశ్వరరావు, ఇచ్ఛాపురం, సోంపేట, కవిటి, కంచిలి, పలాస, వజ్రపుకొత్తూరు ఏపీఎంలు ఎస్.ప్రసాదరావు, వి.రమణమ్మ, కె.గోవిందు, ఉమారాణి, బి.మల్లేశ్వరరావు, కె.జాంబవతి తదితరులు పాల్గొన్నారు.